

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 17 | జూన్ | 2026 | పేజీలు 5 | www.manamepaper.com




### ఆంజనేయుడికి అభిషేకాలతో

## ప్రత్యేక పూజలు

నేరేడుచర్ల జూన్ 16 మనం న్యూస్ : నేరేడుచర్ల పట్టణంలో గల శ్రీ కోదండ రామాలయంలో కొలువైన పవనసుతుడు శ్రీ ఆంజనేయస్వామికి మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో పంచామృతాభిషేకాల తో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పూజారి కొలచిన దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ఆవు నెయ్యి, ఆవు పాలు, ఆవు పెరుగు, తెనే

- మిగతా 2లో..



### ఫారెస్ట్, రెవెన్యూ భూముల సమస్యలు

## త్వరగా పరిష్కరించాలి

**పెండింగ్ ఉన్న సమస్యలు పరిష్కరించాలి**

**భూ వివాదాలు, ఇతర సమస్యల విషయంలో ఆలస్యం చేయొద్దు**

**కలెక్టర్ బి.చంద్రశేఖర్**

ఫారెస్ట్, రెవిన్యూ భూముల సమస్యలు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన తిరుమలగిరి సాగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫారెస్ట్ భూములు, రెవిన్యూ భూములకు సంబంధించిన సమస్యలు ఏవైనా పెండింగ్‌లో ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని ఫైళ్లను పరిశీలించి, ఫారెస్ట్ భూములు, రెవిన్యూ భూములకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. భూముల యాజమానులు, సరిహద్దులు, గెజిట్ నోటిఫికేషన్లు, సంబంధిత పత్రాలు సక్రమంగా ఉన్నాయా లేదా అనే అంశాలపై అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు.

నల్లగొండ–జూన్ 16 (మనం ప్రతినిధి) : ఫారెస్ట్ రెవిన్యూ శాఖల మధ్య ఉన్న భూవివాదాలు, ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వాటిని ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని సూచించారు. అలాగే భూ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయంలోని పలు విభాగాల పనితీరును పరిశీలించిన కలెక్టర్, ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ

- మిగతా 2లో..



### మిర్యాలగూడలో అర్ధరాత్రి

## ఆపరేషన్ చబుత్ర

**దాబాలు, లాడ్జీలు, హోటల్స్, రద్దీ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు**

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు పటిష్ట చర్యలు**

2

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అరికట్టడంపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా పోలీస్ శాఖ, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ పట్టణంలో సోమవారం అర్ధరాత్రి "ఆపరేషన్ చెబుత్ర" పేరుతో విస్తృత తనిఖీలు నిర్వహించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా స్టేట్ హైవే SH-02 వెంట ఉన్న ధాబాలు, లాడ్జీలు, హోటల్స్, టీ స్టాళ్లు, రద్దీ కూడళ్లు,పట్టణంలోని అనుమానాస్పద ప్రాంతాలు, రాత్రివేళల్లో యువకులు గుమిగూడే ప్రదేశాలు మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. *– నల్లగొండ –జూన్ 16 (మనం ప్రతినిధి)*



### పోలీస్ కుటుంబాల సంక్షేమానికి

## అండగా ఉంటాం

**ఏఎస్ఐ కుటుంబానికి చేయూత ఆర్థిక సాయం అందజేత : ఎస్పీ శరత్ చంద్ర పవార్**

నల్లగొండ–జూన్ 16( మనం ప్రతినిధి) : నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాల తో మృతి చెందిన ఏఎస్ఐ

- మిగతా 2లో..

# పోలీస్ కుటుంబాల సంక్షేమానికి అండగా ఉంటాం

మొదటి పేజీ తరువాయి

వెంకటేశ్వర్లు కుటుంబానికి పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు, మృతుడి సతీమణి శ్రీమతి కళావతి గారికి "చేయూత" పథకం కింద రూ.2 లక్షల ఆర్థిక సహాయ చెక్కును అందజేసి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్క సిబ్బంది కుటుంబం కూడా పోలీస్ కుటుంబమేనని, విధి నిర్వహణలో ఉన్నప్పుడు లేదా అనారోగ్య కారణాలతో మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవడం శాఖ బాధ్యత అని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన ఆర్థిక సహాయాలు, పెన్షన్, ఇతర సంక్షేమాలు త్వరితగతిన అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి కొనసాగుతుందని, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సమయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏఎస్ఐ వెంకటేశ్వర్లు గారు శాఖలో క్రమశిక్షణతో, నిబద్ధతతో ఆయన సేవలను పోలీస్ శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ఎస్పీ పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, వారి భవిష్యత్తుకు పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, పోలీస్ అధికారులు, సిబ్బంది, మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

జాజిరెడ్డిగూడెం, జూన్ 16(మనం న్యూస్) : అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ ఎ ఇన్ఫోర్స్మెంట్ ఏజీ రాంబాబు, ఎస్సై మహమ్మద్ అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెంలో మన ఇసుక మన వాహనంలో నడుస్తున్న ఇసుక ట్రాక్టర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేయాలన్నారు. అలాగే ప్రభుత్వ ప్రాజెక్టులకు వెళ్తున్న ఇసుక లారీలు పరిశీలించారు. అలాగే కాంటాలను తనిఖీ చేశారు. ఎవరైనా అధిక లోడ్లతో వెళితే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ పాషా, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## మిర్యాలగూడలో అర్ధ రాత్రి ఆపరేషన్ చబుత్ర

నల్లగొండ -జూన్ 16 (మనం ప్రతినిధి) : పోలీసులు ప్రతి వ్యక్తి వివరాలను పరిశీలిస్తూ, వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానాస్పద కదలికలపై నిఘా పెట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా సంచరిస్తు సరైన ఆధారాలు లేని 10 ద్విచక్ర వాహనాలు పట్టుబడి చేసి 78 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారి వివరాలు నమోదు చేసి కౌన్సెలింగ్ నిర్వహించి,కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి, భవిష్యత్తులో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని గట్టిగా హెచ్చరించారు. అలాగే ఆరుగురు దాబా నిర్వహుల పైన కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీల్లో 3 మంది ఇన్‌స్పెక్టర్లు, 4 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు, 20 మంది లా అండ్ ఆర్డర్ సిబ్బంది, 10 మంది స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ "జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, రౌడీయిజం, గంజాయి, మద్యం అక్రమ రవాణా, పేకాట, ఈవ్ టీజింగ్, రాత్రివేళల్లో అనుమానాస్పద సంచారం వంటి చట్టవ్యతిరేక చర్యలను ఏమాత్రం ఉపేక్షించము అని తెలిపారు. ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. రాత్రి వేళల్లో ధాబాలు, లాడ్జీలు, హోటల్స్‌ను అడ్డాగా చేసుకుని నేరాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం." అని స్పష్టం చేశారు. అదేవిధంగా తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై నిఘా ఉంచాలని, అర్ధరాత్రి వరకు బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత చెడు అలవాట్లు, అనుమానాస్పద స్నేహాలు, మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే డయల్ 100 గాని సమీప పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు, కూంబింగ్ ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతాయని జిల్లా తెలిపారు.

# 12 అజెండా అంశాలకు ఆమోదం

**పబ్లిక్ హెల్త్ డీఈ రమాదేవిపై పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం**

**వార్డు ప్రతినిధులు ఫోన్ చేసినపుడు అధికారులు స్పందించడం లేదు**

**కాంట్రాక్టర్లు చేపడుతున్న పనుల్లో నాణ్యత ఉండాలి**

**మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత**





సూర్యాపేట, జూన్ 16, మనం న్యూస్: ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మున్సిపల్ పాలక మండలి కట్టుబడి పనిచేస్తోందని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు అందుకున్న చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డిలను సభ్యులు అభినందించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారు లు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం జరిగిన జీరో అవర్‌లో కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులపై సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పబ్లిక్ హెల్త్ డీఈ రమాదేవిపై పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనుల్లో వేగం, పర్యవేక్షణ పెంచాలని కోరారు. మున్సిపల్ కాంట్రాక్టర్లు చేపడుతున్న పనుల్లో నాణ్యత ఉండాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. యూజీడీ కోసం తవ్విన గుంతలు ఆరు నెలలు పూర్తయినా పునరుద్ధరణ జరగలేదని, ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కౌన్సిలర్లు ఫోన్ చేసినప్పుడు అధికారులు స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో సాంకేతిక ప్రమాణాలు పాటించడం లేదని, ప్రణాళిక లేకుండా మ్యాన్‌హోల్స్ తవ్వుతున్నారని పేర్కొన్నారు. మొదటి విడతలో చేపట్టిన యూజీడీ పనుల అనంతరం రోడ్ల పునరుద్ధరణ సరిగా జరగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తమ వార్డు పూర్తిగా వాణిజ్య ప్రాంతమని, యూజీడీ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. జాకీర్ హుస్సేన్ నగర్, శ్రీనగర్ కాలనీల్లో యూజీడీ పైప్‌లైన్ పనులు పూర్తయినా మ్యాన్‌హోల్స్ నిర్మాణం జరగలేదని, ఇంటర్నల్ కనెక్షన్లు ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అర్హులైన నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తోందని, సూర్యాపేట పట్టణంలో అర్హులైన నిరుపేదలందరికీ పార్టీలకు అతీతంగా ఇండ్ల కేటాయింపులు జరగాలని అన్నారు. అలాగే దోమల నివారణ చర్యలను మరింత విస్తృతంగా చేపట్టాలని సూచించారు. అలాగే దోమల నివారణ చర్యలను మరింత విస్తృతంగా చేపట్టాలని సూచించారు. సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై అధికారులు స్పందించి దశలవారీగా పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం అజెండాలో పొందుపరిచిన 12 అంశాలను చర్చించి ఆమోదించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు గండూరి రమేష్, ఊర రామ్మూర్తి, పడిదల సైదులు, జహీర్, అంగిరేకుల నాగార్జున, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ యండి షఫీ ఉల్లా, మున్సిపల్ ఇఇ కిరణ్, డిఇ ప్రణయ్ కుమార్, టీపీఓ సోమయ్య, మేనేజర్ బుచ్చి బాబు,ఆర్వో కళ్యాణి, పబ్లిక్ హెల్త్ డి ఇ రమాదేవి, అనిల్, యండి గౌసుద్దిన్, ఎస్ ఎస్ ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు..



## ఆంజనేయుడికి అభిషేకాలతో ప్రత్యేక పూజలు

మొదటి పేజీ తరువాయి

పంచదార , గంధం, వివిధ రకాల పండ్లతో అభిషేకాలు చేసి, వేద ముద్రలతోఆకు పూజ, పుష్పార్చన పూజలు చేశారు, ఆంజనేయ స్వామిని పూలమాలలతో పూలతో తమలపాకులతో ప్రత్యేకంగా అలంకరించారు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు, ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, పులిజాల వెంకటరమణరావు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, తాటికొండ వెంకటరెడ్డి, చింతకుంట్ల శ్రీనివాసరావు, డాక్టర్ పోలవరపు బెనర్జీ, జెట్టి వెంకన్న, యడవల్లి వెంకటరెడ్డి, పోలవరపు దుర్గాప్రసాద్, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ నర్సిరెడ్డి, తాటికొండ సత్యనారాయణ రెడ్డి, కుంకు చిన్నయ్య, కాంపల్లి నారాయణరెడ్డి, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్, కత్తి సుధాకర్ రెడ్డి, మద్రు శ్రీనివాసరావు, మానుకొండ మాధవరెడ్డి, జనార్ధన్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్, రెవెన్యూ భూముల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

తనిఖీలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా ఫారెస్ట్ అధికారి రాజశేఖర్, తహసిల్దార్ అనిల్ కుమార్ కలెక్టర్ వెంట ఉన్నారు.




## పాఠశాలల వద్ద కోతులు, కుక్కల బెడద లేకుండా చర్యలు చేపట్టాలి

### మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్

చౌటుప్పల్, జూన్ 16(మనం న్యూస్) : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని పాఠశాలల సమీపంలో కోతులు, కుక్కల బెడద లేకుండా తగిన చర్యలు చేపట్టాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పాఠశాలలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై విద్యార్థులు పాఠశాలలకు వస్తున్న నేపథ్యంలో వారి భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. పాఠశాలల ప్రాంగణంలో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా కోతులు, వీధికుక్కలను నియంత్రించాలని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాలల పరిసరాల్లో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం తొలగించి పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని తెలిపారు. ఆయనవెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ప్రయివేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### బీసీ యువజనసంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్‌గౌడ్



చౌటుప్పల్, జూన్ 16(మనం న్యూస్) : ప్రయివేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బీసీ యువజనసంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్‌గౌడ్ కోరారు. మంగళవారం పట్టణకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పేద, మధ్యతరగతి, బీసీ కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆశపడుతున్న తరుణంలో కొన్ని ప్రయివేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా అధిక ఫీజులను వసూలుచేస్తున్నారని తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. విద్య అనేది ప్రతి విద్యార్థికి రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. దానిని వ్యాపారంగా మార్చి లాభాపేక్షతో వ్యవహరించడం సమాజానికి మంచిది కాదన్నారు. ఇటీవల విద్యాసంస్థల ఫీజుల నియంత్రణపై బీసీ యువజన సంఘం రాష్ట్ర నాయకత్వం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.

## పిజిటి ఇంగ్లీష్ హెచ్‌బిటి నియామకానికి డెమోకు ఆహ్వానం



నాగారం,జూన్ 16,మనం న్యూస్ : మండల పరిధిలోని పసునూరులో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పి.జి.టి ఇంగ్లీషు బోధించుటకు డెమోకు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి చంద్రబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పిజిటి ఇంగ్లీష్ కు సంబంధిత సబ్జెక్టులో పీజీ తో పాటుగా బి.ఈ.డి పూర్తి చేసి ఉండాలన్నారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు జిరాక్స్ ప్రతులతో ఈ నెల 19 న పాఠశాలలో డెమోకు హాజరుకావాలని కోరారు.

## హామీలను అమలు చేయడంలో మోడి ప్రభుత్వం విఫలం

### సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్‌డి.జహంగీర్



చౌటుప్పల్, జూన్ 16(మనం న్యూస్) : కేంద్రంలోని నరేంద్రమోడి నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం 12 ఏళ్ల దేశ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడం లో పూర్తిగా విఫలం చెందిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్‌డి.జహంగీర్ విమర్శించారు. మంగళవారం పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో నిర్వహించిన ఆ పార్టీ మండల, మున్సిపల్ కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలుకాకపోగా నిరుద్యోగం మరింత పెరిగిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజల జీవనం మరింత భారంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరణ పేరుతో కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ దేశ సంపదను కొద్ది మంది చేతుల్లో కేంద్రీకరిస్తుందని ఆరోపించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధానాలను బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగ విలువలపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. దేశ ప్రజల సమస్యల పరిష్కారం కోసం వామపక్ష శక్తులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గంగదేవి సైదులు, ఎమ్‌డి.పాషా, రాగీరు కిష్టయ్య, పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ముత్యాలు, మండల కార్యదర్శివర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, ఆదిమూలం నందీశ్వర్, పొట్ట శ్రీనివాస్, అంతటి అశోక్, జక్కిడి దేవేందర్‌రెడ్డి, చెరుకు లక్ష్మమ్మ, కొంతం సుశీల, బొడ్డు అంజిరెడ్డి, తొర్పునూరి మల్లేశం, మొగుదాల రాములు, చప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, చీకూరి ఈదయ్య, బొమ్మకంటి కృష్ణ, యాట బాలరాజు, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చీరిక అలివేలు, ఎమ్‌డి.రేష్మ, ఎమ్‌డి.అర్షియా, నేరెడి మహేశ్, తీగుళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### అధ్యక్షుడిగా కేమ విష్ణుమూర్తి ప్రమాణ స్వీకారం







భూదాన్ పోచంపల్లి,జూన్ 16(మనం న్యూస్) : భూదాన్ పోచంపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని స్థానిక ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియోస్ గ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు భోగ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించి. అనంతరం జిల్లా ధరల పట్టిక ఆవిష్కరించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. మారుతు న్న ఏ.ఐ ఫోటోగ్రాఫర్ జీవనోపాధిపై ఎంతో దెబ్బ కొడుతున్నాయని ఆయన అన్నారు. ఫోటోగ్రాఫర్స్ సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు ప్రోత్సాహకాలు అందించుకున్న రాష్ట్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కుటుంబ భరోసా , ఫోటోగ్రాఫర్లకు ప్రతి ఒక్కరికి భరోసా కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామన్నపేటలో ఇటీవల ప్రమాదంలో మ-రణించిన ఫోటోగ్రాఫర్ నకిరికంటి మహేష్ కు కమిటీ త్వరలోనే నాలుగు లక్షల పదివేల రూపాయలు కుటుంబ భరోసా పేరిట అందించనుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంలో ఘనంగా సన్మానాలు నిర్వహించారు ఈ కార్యక్రమం మాజీ అధ్యక్షుడు దోర్నాల గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. నూతన అధ్యక్షుడు కేమ విష్ణుమూర్తి, ఉపాధ్యక్షులు చెక్క మల్లేష్, ప్రధాన కార్యదర్శి రవ్వ నవీన్, కోశాధికారి సకినాల సిద్దేశ్వర, సహాయ కార్యదర్శి దొడ్డమోని వంశీధర్, కార్యవర్గ సభ్యులుగా ఎర్వ విగ్నేశ్వర్, వంగూరి నరేష్, తవటం ఉమాకాంత్, పొట్టపర్తిని కృష్ణ, పెద్దిరెడ్డి వెంకటేష్, బేతి నిఖిల్ లను ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్ల హరి రెడ్డి, కోశాధికారి తూనిక దశరథ, ఉపాధ్యక్షులు ఎర్రోజు యజ్ఞమాచారి, జిల్లా గౌరవ సదరుదారులు వల్లంశెట్టి సతీష్, జిల్లా సలహాదారులు రచ్చ వెంకటేష్, సహాయ కార్యదర్శి చింతల రామకృష్ణ, మాజీ ప్రధాన కార్యదర్శి మక్తాల కృష్ణ, ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, మాజీ అధ్యక్షుడు గుద్దేటి పాండు,తదితరులు పాల్గొన్నారు.

## మచ్చ నర్సయ్యకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శ

జాజిరెడ్డిగూడెం, జూన్ 16(మనం న్యూస్) : ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నర్సయ్య స్పైనల్ కార్డ్ సమస్యతో బాధపడుతున్న మచ్చ నరసయ్యని స్వేరో నెట్వర్క్ ఫౌండర్ గురుకులాల మాజీ కార్యదర్శి మాజీ ఐపీఎస్ డిజిపి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మచ్చ నర్సయ్యను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విద్యార్థిని విద్యార్థుల సమస్యల పై మచ్చ నర్సయ్య ప్రశ్నించే సామాజిక సేవా కార్యకర్త రెసిడెన్సిల్ గురుకులంలో ప్రభుత్వ రెసిడెన్సియల్స్ నాణ్యమైన విద్య నాణ్యమైన భోజనం పిల్లల మరణాలు వీటన్నింటిపై ఎన్నో పోరాటాలు చేసిన ఈ పేరెంట్స్ కమిటీ నాయకుడిని పరామర్శించడం స్వేరోస్ ధర్మంగా వారిని



కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్వేరో నెట్వర్క్ అనుబంధ సంఘాల నాయకులు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బలికొండ వీరస్వామి, ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాతంగి రాములు , కార్యదర్శి దాసరి శ్రీనివాస్, టిటిసి రాష్ట్ర కార్యదర్శి మిర్యాల మధు,ఉమ్మడి జిల్లా ఆర్గనైజర్ కొడగడప ఎల్లయ్య స్వేరో నెట్వర్క్ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ మహేంద్ర నాథ్ నెట్వర్క్ నాయకులు సరిత పేరెంట్స్ కమిటీ జిల్లా నాయకులు సోమరాజు గ్రామ ప్రముఖులు మాజీ ఎంపీటీసీ బొడ్డ రామలింగయ్య,కసన బోయిన వేంకన్న,మెండే సురేష్, మచ్చ మధు, మచ్చ శ్రీను, సైదులు యూత్ అధ్యక్షులు వెంకటేష్ గణేష్ లింగరాజు సైదులు వేణు, ఇటికల అంజయ్య, కృష్ణయ్య, కోట్లు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవం

**పండంటి మగ శిశువుకు జన్మనిచ్చిన తల్లి**

**విశేష సేవలు అందిస్తున్న నర్సింగ్ ఆఫీసర్ సుజాత**

**కాన్పులు నిర్వహించడంలో తనదైన ముద్ర**



పెన్ పహాడ్ జూన్ 16(మనం న్యూస్): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రసవ వేదనతో విచ్చేసిన తల్లితండ్రులు లేని మహిళకు పీహెచ్సీలో విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ అధికారి నకిరేకంటి సుజాత కాన్పు నిర్వహించగా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలోని తల్లితండ్రులను కోల్పోయిన గర్భిణి షేక్ షాహీన్ (భర్త: సుభాన్) తన పిన్న తల్లి సహాయంతో ప్రసవ వేదన పడుతూ మంగళవారం ఉదయం మండల కేంద్రంలోని పీహెచ్సీకి రాగా తక్షణమే స్పందించిన నర్సింగ్ ఆఫీసర్ నకిరేకంటి సుజాత అవసరమైన పరీక్షలు నిర్వహించి మధ్యాహ్నం 2.33 గంటలకు ప్రసవం చేయగా మగ శిశువుకు జన్మనిచ్చింది..ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ ఇది ఆమెకు మొదటి కాన్పు కాగా, జన్మించిన మగ శిశువు బరువు 3.3 కిలోల ఉన్నాడనీ తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు శిశువుకు విటమిన్-కే ఇంజెక్షన్ వేసి తల్లిపాలను ప్రారంభించినట్లు తెలియజేశారు కాన్పులు నిర్వహించడంలో తనదైన ముద్ర వేసుకున్న సుజాత సొంత ఊరు మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందినవారు కావడం విశేషం కాగా ఇప్పటికే అనేకమందికి కాన్పులను నిర్వహించినట్లు క్రిటికల్ కేసులు అయితే సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి పంపించడం జరుగుతుంది లేదంటే తానే సుఖ ప్రసవం చేయడం జరుగుతుందని తెలిపారు మండలం నుండి వచ్చే గర్భిణీలకు వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు... మండలానికి చెందిన నర్సింగ్ ఆఫీసర్ సుజాత ఆసుపత్రికి వస్తున్న ప్రతి ఒక్కరికి పరిచయస్తురాలు కావడం ముఖ్యంగా గర్భిణీ, బాలింతలకు అందిస్తున్న విశేష సేవల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు... ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ స్వర్ణలత, సిబ్బంది రాణి, తదితరులు పాల్గొన్నారు.





# పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

**సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు**




పెన్ పహాడ్ జూన్ 16 (మనం న్యూస్):అమెరికా ఇరాన్ శాంతి ఒప్పందం కుదరడంతో యుద్ధం విరమణ ప్రకటించడం వల్ల అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గాయని అందువల్ల తక్షణమే దేశంలో పెట్రోలు, గ్యాస్, డీజిల్ ధరలు తగ్గించి పేద ప్రజలపై మోపిన భారాన్ని తగ్గించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ...యుద్ధం పేరుతో దేశంలో పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెంచి కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం పైశాచిక ఆనందం అనుభవించిందని ఇప్పుడు శాంతి ఒప్పందం అమలులోకి రావడం వల్ల క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గాయని మార్చిలో బ్యారల్ ధర 118 డాలర్లు ఉండగా నేడు 84 డాలర్లకు పడిపోయిందని అంటే దాదాపు 30 శాతం ధరలు తగ్గాయని ఇప్పుడు గాని కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోలియం ఉత్పత్తుల ధరలు తగ్గించకపోతే ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాలకు తీరని ద్రోహం చేసిన ప్రభుత్వంగా చరిత్రలో మిగిలిపోతుందని 2014లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలుకొని ఈనాటి వరకు రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా వ్యవసాయాన్ని ధ్వంసం చేసేందుకు 100 రకాల చర్యలు చేపట్టి భంగపడి దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాసి నల్ల చట్టాలను వాపస్ తీసుకున్న విషయాన్ని దేశ ప్రజలు ఇంకా మరిచిపోలేదని రైతులకు ద్రోహం వల్లనే 400 సీట్లు రావాల్సిన బిజెపికి 240 సీట్లు మాత్రమే వచ్చాయని భవిష్యత్తులో మరిన్ని సీట్లు తగ్గి ఆ ప్రభుత్వశీ అధికార కోల్పోతేనే ఈ దేశంలో సామాన్యుడి మనుగడ సాధ్యమవుతుందని అన్ని వర్గాల ప్రజలు బిజెపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్న విషయాన్ని ఇటీవల కాక్రోచ్ జనతా పార్టీకి వస్తున్న స్పందన వల్ల అర్థమవుతుందని రాజస్థాన్లో ఒక రాజకీయ పార్టీ వాళ్ళు కాక్రోచ్ కార్యకర్తలపై నాయకులపై దాడి చేస్తే తిరిగి వాళ్ళు ప్రతిదాడి చేస్తే రోడ్ల వెంట పరుగులు పెట్టుకుంటూ వెళ్లారని ఇది దేశ ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేసిన విధంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో రాజీనామా చేయించి నైతిక విలువలు కాపాడుకోవాలని ఆయన హితవు పలికారు.



## ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న నిక్షయా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ పాలకే సురేష్**

కోదాడ, జూన్ 16(మనం న్యూస్): ఆరోగ్య తెలంగాణ తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తుందని సర్పంచి పాలకు సురేష్ అన్నారు. మండల పరిధిలోని దొరకుంట సబ్ సెంటర్ లో అనంతగిరి గవర్నమెంట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచి పాలకి సురేష్ పాల్గొని ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మిషన్లో భాగంగా ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో 80 మందికి ఉచితంగా ఎక్స్ రే లు తీయడం జరిగినది. ఈ శిబిరంలో వినియోగించుకొని వారు నేడు రెడ్లకుంట గ్రామంలో ఏర్పాటు చేస్తున్నారు ప్రజలు అక్కడికి వెళ్లి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్ రాజు, హెల్త్ అసిస్టెంట్ యాతాకుల మధుబాబు, సెక్రటరీ వెంకటేశ్వర్లు, సుభాషిని ,అస్లాం, రమేష్, స్వాతి,పరమేశ్వరి, సులోచన, ఆరోగ్య సిబ్బంది ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ శాఖలో భారీ పదోన్నతులు



సూర్యాపేట జూన్ 16 (మనం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్రములో గల పంచాయతీ రాజ్ శాఖ లో జిల్లా పరిషత్ పర్యవేక్షకులు అలాగే మండల పంచాయతీ అధికారుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా 120మందికి ఎంపీడీవోలుగా పదోన్నతి కల్పిస్తూ మంగళవారం తెలంగాణ పంచాయతీ రాజ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతులు కల్పించి నందుకు కమిషనర్ దివ్య దేవరాజన్ , డిప్యూటీ కమిషనర్ల కు కమిషనర్ కార్యాలయ సిబ్బందికి తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏపాల సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నందకుమార్ రాష్ట్ర శాఖ తరువున కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పదోన్నతులు కల్పించుటలో శ్రమిమించిన రాష్ట్ర అధ్యక్షులు ఏపాల సత్యనారాయణ రెడ్డి కి తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం సూర్యాపేట జిల్లా శాఖ తరుపున అధ్యక్షులు పంతిని శ్రీధర్ నాయుడు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీడితోపాటు ప్రధాన కార్యదర్శి రణధీర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుయ్యని ప్రసాద్, వరుణ్ కుమార్, మణి, లచ్చయ్య, మల్లేష్ లు ధన్యవాదాలు తెలియజేశారు.



## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**డాక్టర్ పుల్లారావు, మణిరాజు ఆధ్వర్యంలో మొక్కల నాటివేత**

నల్లగొండ -జూన్ 16 (మనం ప్రతినిధి) : క్లీన్ హోమ్ గ్రీన్ హోమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో డాక్టర్స్ బృందం తో కలిసి నాగార్జున డిగ్రీ కళాశాల మైదానం వాకర్స్ ట్రాక్ వెంబడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలు నాటనైనది. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించి విరివిగా మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరినారు అదేవిధంగా ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసి హరిత మైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని పట్టణ ప్రజలను కోరినారు. డాక్టర్ సుబ్బారావు డాక్టర్ రాజిరెడ్డి మిర్యాల వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సోమ నరసింహ

నల్లగొండ-జూన్ 16( మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ ఉపాధ్యక్షులుగా నల్లగొండ జిల్లా చెందిన బిజెపి నాయకులు సోమా నరసింహను నియమిస్తూమహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యాలయంలో నియామక ఉత్తర్వుల ను అందజేశారు. ఈ సందర్భంగా సోమ నరసింహ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను పొలిటికల్ కమిటీ ఉపాధ్యక్షు డిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణకు అందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ఊరే లక్ష్మన్ , తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రచార కార్యదర్శి



రాచమల్ల వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ సభ్యులు తేలుకుంట్ల జానయ్య నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శెట్టి శ్రీనివాస్ లకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజే శారు. కాగా సోమనరసింహ నియామకం పట్ల పలువురు ఆర్యవైశ్య నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## శ్రీశైలంలో మోజర్ల మద్దిగట్ల విద్యార్థుల కూచిపూడి నృత్య ప్రదర్శన

పెద్దమందడి జూన్ 16 (మనం ప్రతినిధి) : భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దివ్య సన్నిధిలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో పెద్దమందడి మండలం మోజర్ల, మద్దిగట్ల గ్రామాలతో పాటు కొత్తకోటకు చెందిన విద్యార్థులు పాల్గొని అత్యద్భుత ప్రదర్శన చేశారని నృత్య గురువు సుధారాణి తెలిపారు. సాత్విక కూచిపూడి అకాడమీ తరపున తమ శిష్య బృందం నయనానందక రంగా నృత్యాలు ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారని తెలిపారు. ఈ ప్రదర్శనలో అకాడమీకి చెందిన విద్యార్థులు నక్షత్ర, వర్షిని మరింత ప్రతిభ కనబరిచారు. కార్యక్రమంలో గట్టు వర్షిని గట్టు శరత్ చంద్రిక గట్టు తేజస్విని గట్టు విడిజ్ఞా గట్టు సమీక్ష దమయంతి అకిత జోష్ణ శ్రీలాస్య రిషిత హిమ వర్షిని తదితరులు పాల్గొన్నారు.



# రాయిచేడులో రూ.300 కోట్ల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు ప్రారంభం

**25 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాల విద్యా సంస్థ**

**పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, సమగ్ర అభివృద్ధే లక్ష్యం**

**వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది**

ఉప్పునుంతల, జూన్ 16 (మనం న్యూస్): పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిని అన్ని రంగాల్లో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని రాయిచేడు గ్రామ శివారులో 25 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ.300 కోట్ల వ్యయంతో ఈ విద్యా సంస్థను నిర్మించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో తీసుకొస్తున్న సంస్కరణలకు ఈ ప్రాజెక్టు నిదర్శనంగా నిలవనుంది. ఈ ప్రాజెక్టుకు 2024 అక్టోబర్ 10న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి శంకుస్థాపన చేశారు. అనంతరం పరిపాలనా, సాంకేతిక ప్రక్రియలు పూర్తికాగా ఇటీవల ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. ప్రస్తుతం నిర్మాణ స్థలంలో భారీ ఎత్తున పనులు కొనసాగుతున్నాయి. రాళ్లతో నిండిన గుట్టలను జేసీబీ యంత్రాల సహాయంతో చదును చేస్తుండగా, వాహనాల రాకపోకలకు అవసరమైన అంతర్గత



రహదారులను నిర్మించారు. విద్యుత్ సదు-పాయం కల్పించడంతో పాటు కార్మికులకు తాత్కాలిక నివాస వసతులు ఏర్పాటు చేశారు. నాలుగు జేసీబీ యంత్రాలు నిరంతరం పనిచేస్తుండగా, షిఫ్టుల వారీగా కార్మికులు విధులు నిర్వహిస్తూ హాస్టల్ భవనాలు, తరగతి గదులు తదితర నిర్మాణాలను కొనసాగిస్తున్నారు.

**సమగ్ర సదుపాయాలతో విద్యా ప్రాంగణం**

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఆధునిక తరగతి గదులు, బాలురు-బాలిక ల ప్రత్యేక హాస్టళ్లు, అత్యాధునిక గ్రంథాల యం, డిజిటల్ ల్యాబ్‌లు, క్రీడా మైదానాలు, భోజనశాలలు, ఆడిటోరియం, సిబ్బంది నివాస గృహాలు వంటి సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సాంకేతిక నైపుణ్యాల్లోనూ రాణించేలా ప్రణాళిక రూపొందించారు.

**నల్లమల్ల ప్రాంత విద్యార్థులకు వరం**

నల్లమల్ల అటవీ ప్రాంతానికి సమీపంలో ఈ పాఠశాల ఏర్పాటు కావడం ప్రత్యేకతగా చెప్పవచ్చు. మారుమూల గ్రామాల విద్యార్థులు మెరుగైన విద్య కోసం పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుంది. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా మధ్యలోనే చదువు మానేస్తున్న పేద, గిరిజన, గ్రామీణ విద్యార్థులకు ఈ విద్యా సంస్థ ఒక వరంగా మారనుంది.

**ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం**

ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభం కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా పనులను భౌతికంగా ప్రారంభించడం ద్వారా ప్రభుత్వం విద్యా అభివృద్ధి పట్ల తన చిత్తశుద్ధిని చాటుకుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**భవిష్యత్తు తరాలకు బలమైన పెట్టుబడి**

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉ ంచుకొని నిర్మిస్తున్న ఈ విద్యా సంస్థ సకాలంలో పూర్తయితే వేలాది మంది విద్యా ర్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రానుంది. గ్రామీణ ప్రాంతాల పిల్లలకు ప్రపంచ స్థాయి అవకాశాలను కల్పించే కేంద్రంగా ఇది రూపుదిద్దుకోనుంది. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించే దిశగా ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుందనే అభిప్రాయం వ్యక్తమవు తోంది. రాయిచేడు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియ ల్ స్కూల్ కేవలం ఒక విద్యా సంస్థ కాదు... గ్రామీణ పేద విద్యార్థుల భవిష్యత్తును మార్చగల విద్యా విప్లవానికి నాంది.





## విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

ఉప్పునుంతల, జూన్ 16 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం లో పలు సంస్కరణలను అమలు చేస్తోంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించ డంతో పాటు ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు మౌలిక సదుపాయాల కల్పన, ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, యూనిఫారాల అందజేత, అల్పాహార పథకం అమలు వంటి కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన "బడిబాట" కార్యక్రమం మండల వ్యాప్తంగా కొనసాగుతోంది. మే 14న ప్రారంభమైన ఈ కార్యక్రమం ఈ నెల 19న ముగియనుంది. బడిబాటలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి విద్యార్థుల నమోదు, హాజరు పెంపు కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ అందజేస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కంసానిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మేడిపూర్ మల్లికార్జున్ విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు భాగ్యరేఖ యాదవ్, మహేశ్వరి, కట్ల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు కొత్త పాఠ్యపుస్తకాలను అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలతో పాటు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఉ పాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రవిశేఖర్, జంగయ్య, సురేందర్, రాజేందర్, వెంకటయ్య, అలీ జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమం ఆశించిన ఫలితాలను అందిస్తోందని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. కొత్త విద్యా సంవత్సరంలో మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.